విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, సెప్టెంబర్ 2025

ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే లక్ష్యం : శబరి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లక్ష్యం అని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల సందర్భంగా పలు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిం చారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అతిథి గా పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అది జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలలపై పడి అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ.8,500 వేల కోట్లు మంజూరు చేసిందని, గత వైసీపీ జగన్ పాలనలో కేవలం రూ. 1400 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిలించిందని, సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేక చొరవతో గత వైసీపీ ప్రభుత్వ జీవో ప్రకారంమే ప్రభుత్వప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల పూర్తికి కృషి చేస్తున్నారని, అది ఓర్వలేని వైసీపీ తప్పుడు ప్రచారం మెడికల్ కళాశాలలపై చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉందని, ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ సూపర్ గా విజయవంతం నిదర్శనమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వస్థనారి స్వశక్త్ పరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : స్వస్థ నారి స్వశక్త్ పరివార్‌లో భాగంగా బైర్లూటీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్పెషాలిటీ వైద్యుల చేత ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని డాక్టర్ పవన్ కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమం 17సెప్టెంబర్ 2025 నుండి అక్టోబర్ రెండవ తేదీ 2025 వరకు వివిధ గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న లక్ష్మి, అశ్విని హాస్పిటల్ మహిళలలో రక్తహీనతను నివారించడానికి మరియు క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగా గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. డాక్టర్ శోకత్ మాట్లాడుతూ కిషోర్ బాలికలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు.డాక్టర్ హర్ష హ్యాండ్ వాషింగ్ టెక్నిక్ గురించి మరియు వర్షాకాలంలో నీటిని కాకబెట్టి తాగాలని ,దోమలు కుట్టకుండా దుంతులు వాడాలని అవగాహన కల్పించారు.సర్పంచ్ గురువమ్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్క గిరిజన మహిళ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందు సిహెచ్ భాషా, సూపర్వైజర్ రవణమ్మ, భ్రమరాంబ, ఎమ్మెల్యే హెచ్ పి అహ్మద్ భాష, శివ, దీపికా ,లాబ్ టెక్నీషి యన్ సోమేశ్వరి, స్టాఫ్ నర్స్ తులసి, ఏఎన్ఎం బేబీ జ్యోతి ఆశలు పాల్గొన్నారు

గ్రామీణ రోడ్లకు మహర్దశ

నియోజకవర్గం అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి

ఫైల్ ఫోటో..

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామీణ రోడ్ల రూప రేఖలు మారిపోతున్నాయి. రూ.కొట్లాది రూపాయలు నిధులు తెచ్చి మారుమూల పల్లెలకు సైతం రోడ్ల నిర్మాణం చేపట్టారు. కోవెలకుంట్ల - లింగాల గ్రామాల మధ్యలో రూ.5కోట్ల నాబార్డ్ నిధులతో బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి కాగా రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.3.20 కోట్లతో కోవెలకుంట్ల - ఆళ్లగడ్డ మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి నిర్మించనున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని బనగానపల్లె సర్కిల్ నుండి ముదిగేడు రహదారి లోని కరెంట్ ఆఫీస్ వరకు రూ. 2.50 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం, సంజామల - గుల్లదుర్తి గ్రామాల మధ్య బీటీ రహదారి నిర్మాణానికి రూ.1.5 కోట్ల రూపాయలు నాబార్డు నిధులతో మంజూరయ్యాయి. సింగనపల్లి - బెలూం గ్రామాల మధ్య రూ.కోటితో, ముక్కమల్ల - అవుకు మధ్య రూ కోటి రూపాయలతో బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కాగా వీటన్నిటికీ టెండర్ ప్రక్రియ పూర్తికాగా త్వరలో పనులు ప్రారంభించనున్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చొరవతో కోవెలకుంట్ల సబ్ డివిజన్ పరిధిలో 33 పనులను రూ.30 కోట్ల తో చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి డీఈ రెడ్డి గోవిందు తెలిపారు. ఇప్పటికే ముదిగేడు - సంజామల రహదారిని అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించి డానిస్ పద్ధతిలో రెండు వరుసల రహదారి నిర్మాణం పూర్తి చేసినట్లు డిఈ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఈ రహదారి నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగయింది. మొత్తం మీద ఈ పనులన్నీ పూర్తి అయితే నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా రహదారులు అభివృద్ధి చెందనున్నాయి.

ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు విద్యార్థులు అవగాహన కలిగి ఉండా లని సూచించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ హెచ్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ గ్రామంలో ఎయిడ్స్ వ్యాధి గురించి ప్రజలతో చర్చించాలని సూచించారు. అనంతరం ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.ఎస్.వర్ధనాచారి రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు 3,24,000 మంది ఉన్నారని, మన రాష్ట్రం ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల సంఖ్యలో దేశంలో 2 వ స్థానంలో ఉందని ఆయన అన్నారు. అనంతరం ఎయిడ్స్ నియంత్రణ పోస్టర్ లను విడుదల చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు టి.మేరీ, జి.నరసింహ, పి.సుమలత, జి.అరుణ, కళాశాల అధ్యాపకులు భాస్కర రెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి, కృష్ణ దాసు, రమణారెడ్డి, సంటి రెడ్డి, అన్నపూర్ణ, లక్ష్మీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛరతాన్ని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ రథం వాహనాన్ని డిప్యూటీ ఎంపీడీవో బాలాం జనేయులు, పట్టణ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి పరిశీలించారు. పట్టణ ంలోని ప్రజలు తమ ఇంట్లో ని వ్యర్థాలను రోడ్డుపై పడి వేయకుండా నిల్వ ఉంచి స్వచ్ఛరథం వాహనానికి అప్పగిస్తే దానికి తగినట్టుగా కిరాణం సరుకులు అందిస్తా మని తెలిపారు. ఈనెల 23న స్వచ్ఛరతాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షునిగా రామ గోపాల్ ఎన్నిక



విశాలాంధ్ర - రుద్రవరం : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల మండల అధ్యక్షునిగా రామ గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. బుధవారం మండల కేంద్రంలోని జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయ ఆవరణంలో క్షేత్ర సహాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా పంచాయతీలలో క్షేత్ర సహాయకులుగా ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న పలువురు క్షేత్ర సహాయకులు మండల అధ్యక్షు నిగా చిలకలూరు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న రామగోపాల్ ను మండల అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా చిత్తరేనిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని క్షేత్ర సహాయకులు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చెంచులకు లైసెన్సులు మంజూరు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ :చెంచు గిరిజన యువతకు అర్హులైన వారికి లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ రెడ్డి అన్నారు. బుధ వారం మండలంలోని పెచ్చరువు, కొట్టాల చెరువు గూడెం గ్రామాలకు చెందిన 60 మంది చెంచులకు ఆర్టీవో ఆఫీస్‌లో భోజనం పెట్టి లైసెన్సులు మంజూరు చేయడం జరిగింది. మాట్లాడు తూ ద్విచక్ర వాహనాలు కలిగిన 60 మంది చెంచు గిరిజనులకు వారి అర్హతను బట్టి లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాహనా దారులు తప్పనిసరిగా లైసెన్సు,హెల్మెట్ కలిగి ఉండాలని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం



విశాలాంధ్ర - వెలుగోడు : తిరుపతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవంలో వెలుగోడు ఉపాధ్యాయులు అవార్డు పొందారు. రాయలసీమ జోనల్ ప్రథమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన వెలుగోడు పట్టణంలోని, లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుడు నూర్ల మిన్‌ను స్కూల్లో యాజమాన్యం కరస్పాండెంట్ డా.ఇమ్మానియేల్ ఘనంగా సత్కారిం చి,విద్యార్థులకు మెరుగయిన విద్యను అందించారని అన్నారు. వెలుగోడు టిడిపి నాయకులు ఖలీల్ ఫయాజ్ ఖాన్, పెద్దవలి, బాల సుబ్బయ్య, తదితరులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

పెరమన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరం : మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. టిప్పర్ - కారు ఢీకొని ఆరుగురు నిండు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

రహదారిని కమ్మేస్తున్న కంపచెట్లు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మదనంతపు రం, చింతలాయిపల్లి, అంకిరె డ్డిపల్లి గ్రామాల మధ్య ముళ్ళ కంప ప్రధాన రహదారిని కప్పేయడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిమ్మనాయుని పేట అంకిరెడ్డిపల్లి ప్రధాన రహదారిలోని మదనంతపురం, చింతలాయపల్లి గ్రామ ల రహదారిలో రేగు,తుమ్మ కంప చెట్లు రోడ్డు అడ్డంగా వేపుగా పెరగడంతో వాహనదారులు ప్రజలు బెంబేలెత్తు తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో రోజురోజుకు కంపచెట్లు విపరీతంగా పెరుగుతూ వాహనాలకు అడ్డం కిగా మారుతున్నాయి.కొన్నిచోట్ల రహదారికి ఇరువైపులా మరి కొన్నిచోట్ల రహదారికి వరకు ఒకవైపు కంపచెట్లు పెరిగాయి. రెండు పెద్ద వాహనాలు ఎదురైతే కంపచ్చట్ల లో వెళ్లాల్సిన దుస్థితి ఎదురవుతుంది. ఎదురుగా వచ్చే పెద్ద వాహనానికి ద్విచక్ర వాహనం కూడా రోడ్డు సైడ్ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. లేదంటే ఎదురుగా వచ్చే వాహనాన్ని చూసి ముందే కంపలేని చోట సైడ్‌కు వాహనాన్ని నిలిపివేయా ల్సి వస్తున్నది. దీంతో ప్రయాణ సమయం కూడా పెరుగుతున్నది. బస్సులలో వెళ్లే ప్రయా ణికులు కూడా కంపచె ట్లు తమకు తగిలి ఇబ్బం ది పడతామొనన్న ఆందో ళన చెందుతున్నారు. తిమ్మనాయునిపేట నుండి చింతలాయిపల్లి మీదుగా అంకిరెడ్డిపల్లి వరకు ప్రస్తుతం ఉన్న ఒకే వరుస రహదారిని రెండు వరుసల రహదారిగా నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు అప్పట్లో వార్తలు వెలువడిన కాలయాపన జరుగుతున్నది. రెండు వరుసల రహదారిని నిర్మిస్తారని ప్రచారం జరుగుతుండడంతో సంబంధిత అధికారులు రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించకుండా కాలయాపన చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రెండు వరుసల రహదారిని నిర్మించేంతవరకైనా ప్రస్తుతం రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి తాము గాయపడకుండా కాపాడాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

188 రెవెన్యూ గ్రామాల్లో స్వామిత్వ సర్వే



విశాలాంధ్ర - చాగలమర్రి : జిల్లావ్యాప్తంగా 188 రెవెన్యూ గ్రామాల్లో స్వామిత్వ సర్వే జరుగుతున్నదని జిల్లా పంచాయతీ అధికారిని లలితా బాయి తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్న సిబ్బంది పన్నులు వసూలు ఇతర కార్యకలాపాలపై అడిగి తెలుసుకున్నారు. మేజర్ పంచాయతీ పరిధిలో పన్నువసూలు వేగవంతంగా చేయాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 17నుంచి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ 15 రోజులపాటు గ్రామాల్లో మురికి చెత్తను గుర్తించి వాటిని తొలగించి సంపూర్ణ పరిశుభ్రత చేయడమే లక్ష్యమన్నారు. ఈనెల 20న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అన్ని పంచాయతీల్లో పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. జిల్లావ్యాప్తంగా 489 గ్రామపంచాయతీలో రూ.10 కోట్లు పన్ను వసూలు లక్ష్యంగా ఉందన్నారు. ఇంతవరకు ఐదు లక్షలు వసూలు చేయడనడుస్తునవివర కోరారు. జిల్లాపంచాయతీలో 341పంచాయతీల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. మిగిలిన చోట్ల స్థల సమస్యతో పనులు ప్రారంభం కాలేదని ఆమె వివరించారు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల కోసం పాటుపడుతున్న గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు త్వరలోనే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో తోలుతా గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు చాగలమరి మేజర్ గ్రామపంచాయతీలో 14 మంది వాటర్ మ్యాన్లు ఉండడం పట్ల డిపిఓ అసహనం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన ఎంతమంది ఉండాలి 14 మంది ఎందుకు ఉన్నారు. ఏ ప్రాతిపదికన వీరిని విధుల్లోకి చేర్చుకున్నారో తనకు వివరణ ఇవ్వాలని ఈవో తారకేశ్వరుని డిపిఓ కోరారు.ఈ విషయంపై సమగ్ర విచారణ చేస్తానని డిపిఓ తెలియజేశారు.కార్యక్రమంలో ఈవో, సిబ్బంది పాల్గొన్నారు.

శిల్పకళా మందిరాన్ని సందర్శించిన తెలంగాణ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని నంద్యాల రోడ్డులో ఉన్న శ్రీ వాణి బాలసుబ్రమణ్యం శిల్పకళా మందిరాన్ని తెలంగాణ రాష్ట్రం పటాన్ చెరువు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీ వాణి బాలసుబ్రమణ్యం శిల్పకళా మందిరం నిర్వాహకులు దురుగడ్డ బాలసుబ్రమణ్యం ఆచారి (బాలు) స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి తిరుమలకు వెళుతూ మార్గమధ్యంలో ఆయన శిల్పకళా మందిరాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన శిల్పకళాశాలలోని పలు కళాఖండాలను చూడడం జరిగింది. అలాగే దురుగడ్డ బాలసుబ్రమణ్యం ఆచారి చేతుల మీదుగా తయారుచేసిన అమెరికాలోని అట్లాంటాలో నిర్మించే భద్రాద్రి రామాలయ ఆలయ శిల్పకళాఖం డాలను చూసి హర్షం వ్యక్తం చేశారు. శిల్పాలకు సజీవ రూపాన్ని తెచ్చే కళాకారులు మన తెలుగు రాష్ట్రాల్లో ఉండడం గర్వకారణమని, ఆయన ఈ సందర్భంగా అన్నారు. దురుగడ్డ బాలసుబ్రమణ్యం ఆచారి చేతులు మీదుగా మరిన్ని కళాఖం డాలు జీవం పోసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో నిర్మించే దేవాలయానికి విగ్రహాలను తయారు చేసి ఇవ్వాలని బాలుని కోరారు. అనంతరం దురుగడ్డ బాలసుబ్రమణమాచారి, శిల్ప కళాకారుల బృందం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని సత్కరించారు.

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు

విశాలాంధ్ర-అవుకు: మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు అవుతాయని తెలుగుదేశం అవుకు మండలాధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ రాజారెడ్డి తో కలిసి మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు చిన్న భిన్నం అవుతాయని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల రోజువారి ప్రవర్తన పై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఒత్తిడి సమస్యను అధిగమించడానికి ఆరోగ్యకరమైన మార్గాలను ఎంచుకోవాలని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు దస్తగిరమ్మ, ఉపాధ్యాయులు, సిఆర్పి శ్రీనివాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పత్రిక పఠనం విద్యార్థులలో విజ్ఞానం పెంపొందిస్తుంది

విశాలాంధ్ర - రుద్రవరం : విద్యార్థులు పత్రిక పఠనం చేయడం వల్ల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో హిందూ పత్రికను చదివించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జే.డీ తెహర్ సుల్తానా సహ కరంతో జిల్లా అధికారులు, మండల అధికారుల చొరవతో, తెలుగు, ఇంగ్లీషు ఉపా ధ్యాయుల మార్గనిర్దేశంలో ,ఇంగ్లీషు వార్తల అంశాలను చదివి, దేశీయ మరియు అంతర్జాతీయ సంఘటనలపై అవగాహన పెంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించి విద్యార్థులు నేటి పత్రికలలోని వార్తలను చదివి, ముఖ్యమైన పదాలను గుర్తించి, వాటిపై చర్చించి, చదవడం ద్వారా జ్ఞానం, భాషా నైపుణ్యతలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ప్రతి దినం వార్త పత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఉపాధ్యయ బృందం పాల్గొన్నారు.

ఆయాలు, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఏపీ గవర్నమెంట్ స్కూల్ ఆయాలు ,స్వీపర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆయాలు స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని బుధవారం ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా టిడిపి జిల్లా నాయకుడు ఎన్ ఎం డి ఫిరోజ్‌ను స్కూల్ ఆయాల, స్వీపర్ల తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ బాలకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి వరలక్ష్మి, పట్టణ అధ్యక్షుడు భూమిని శ్రీనివాసులు తదితర ఆయాలతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

రోడ్డుభద్రలపై అవగాహన ఉండాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - పాములపాడు : జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశముల మేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ,పాములపాడు ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో మంగళ వారం రాత్రి గ్రామసభ నిర్వహిం చారు. డియస్పి రామంజి నాయక్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై పంచసూత్రాలు అయిన హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం త్రాగి వాహనము నడపరాదని,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఓవర్ లోడ్ ఆటోలలో ప్రయాణం చేయరాదని తెలిపారు.

21న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాలవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 21వ తేదీ ఆదివారం రోజున సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 18న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాలని అనుకున్నామని అయితే అసెంబ్లీ సమావేశాల కారణం వల్ల ఈనెల 21వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశం మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. అందువల్ల మండలంలోని జడ్పిటీసి సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు తో పాటు మండలము నందలి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు.

నేటి నుండి నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె



విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్)నేటి నుండి 20వ తేదీ వరకు అనగా గురు, శుక్ర, శనివారములు వరసగా (3) మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఫరూక్, రమేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడిఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సంజీవరావ్, సుబ్రహ్మణ్యం, గిరిబాబు, రామకృష్ణ, ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గురుపూజోత్సవ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు, మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నంద్యాల పట్టణానికి చెందిన సయ్యద్ బాబుకు రాష్ట్ర ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డును అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ సయ్యద్ బాబు స్వగృహానికి చేరుకొని వారిని ఘనంగా సన్మానించారు. సయ్యద్ బాబు విజయంతో నంద్యాల ప్రతిష్ఠ పెరిగిందన్నారు. విద్యా రంగంలో ఇలాంటి వారిని ప్రోత్సహించడం మా కర్తవ్యమని శుభాకాంక్షలు తెలిపారు. వారి 35 ఏళ్ళ విద్య రంగ అనుభవంలో ఎంతో మంది ఉన్నత స్థానాల అధిరోహించారన్నారు. అదే విధంగా వారి విద్యా సేవలు సామాజిక సేవలు మనందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, ఇమాముల సంఘం నాయకులు హాఫిజ్ అంజాద్ భాష సిద్దికి, వార్డు టీడీపీ ఇంచార్జి షేక్ కట్టెల ఆఫ్జల్ భాష, లెక్చరర్ నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - మిడుతూరు: ప్రతి ఉపాధ్యాయుడు విద్యా ర్థుల సామర్థ్యాలను పెంచేం దుకు కృషి చేయాలని ఎంఈఓ 2 మల్లికార్జున నాయక్ సూచించారు. బుధ వారం మండల పరిధిలోని దేవనూరు గ్రామంలో ఉర్దూ బాలుర, బాలికల పాఠశాలను ఆవశటీ దేశఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులకు చదవడం, రాయడం తో పాటు చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం పరిశీలించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు, తదితర రికార్డులను పరిశీలిం చారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో విద్యార్థికి బంగారు పతకం



విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : బనగానపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎస్.ఫిదా హుస్సేన్ సెప్టెంబర్ నెల 14వ తేదీన కర్నూల్ అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని బుధ వారం కళాశాల ప్రిన్సిపాల్ లలిత విద్యార్థిని ప్రత్యేకంగా అభినంది ంచారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించడం గర్వకారణం. ఫిదా హుస్సేన్ వంటి విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తి. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కూడా విజయాలు సాధించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మహమ్మద్ గౌస్, ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ రామన్న తదితరులు పాల్గొని, ఫిదా హుస్సేన్‌ను అభినందించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

భూ సిఫారసులను తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేయాలని దళిత హక్కుల పోరాట జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్పలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేస్తూ వాటిని ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించి దళిత గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయన్నారు. భూమి ,కనీస నివాసస్థలం లేని దళితులకు ఈ యొక్క నిధులు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేయగా నేడు అధికారంలో ఉన్న, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల గురించి మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దళితులకు జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు విడుదల చేసి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో దళిత గిరిజన ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుమార్ రాజా, కోశాధికారి సి.కుమార్, అశోక్, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ, ఈశ్వర్, అంజి,పురుషోత్తం, ఏసన్న, ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటను కాపాడండి : రైతు

విశాలాంధ్ర - నందవరం : తన వ్యవసాయ భూమిలో పోయిన తాగునీటి పైపును రిపేరు చేయించి పత్తి పంటను కాపాడాలని పెద్ద కొత్తిలి గ్రామానికి చెందిన రైతు చాకలి లక్ష్మన్న కోరారు. నాది పెద్దకొత్తిలి గ్రామమని, నాకు అన్నదమ్ముల విభాగంలో 70 సెంట్ల వ్యవసాయ భూమి వచ్చిందన్నారు. ఆ భూమిలో పూలచింత గ్రామానికి భూమిలో తాగునీటి పైపు వెళ్లడం జరిగిందని, ఆ పైప్ లైన్ లీకై దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తున్న కాంట్రాక్టర్, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గత సంవత్సరం మే నుండి కాంట్రాక్టర్ సత్య రెడ్డికి, వాటర్ మెన్ కు నేరుగా, మండల తాగునీటి అధికారికి ఫోన్ ద్వారా ఎన్నోసార్లు పైప్ ను రిపేరు చేయాలనీ కోరిన పట్టించుకోవడం లేదన్నారు. దీంతో పూలచింతకు తాగునీరు సరఫరా చేసిన ప్రతిసారి దాదాపు 30 సెంట్లు భూమిలో నీరు పారి తన పంట నాశనం అవుతుందన్నారు. నాకున్న 70 సెంట్లలో 30 సెంట్లు నిత్యం నీరు పారడంతో ఏ పంట వేసిన పంట పండడం లేదన్నారు. దీంతో ఆర్థికంగా నేను చాలా నష్టపోతున్నానని, ఇప్పటికైనా కాంట్రాక్టర్, అధికారులు స్పందించి వెంటనే పైపు రిపేర్ చేయించి, నాకు న్యాయం చేయాలని కోరారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాలు బలోపేతం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మహిళల ఆరోగ్య పరిరక్షణతో కుటుంబాల బలోపేతం సాధ్యమవుతుందని ఇంచార్జి కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. బుధవారం ఏ క్యాంప్‌లో ఉన్నటువంటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ మాసోత్సవాలు, 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను కూడా ఈరోజు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమైనదని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలను క్యాంపెయిన్ మోడ్‌లో ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేయడం ద్వారా తెలియజేస్తున్నారన్నారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్న పిల్లలకి అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు.. అక్కడే ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్ ను పరిశీలించారు.. స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన వాటిని బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలను ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారులు రామనాథం, డా.నరేష్,ఐసిడిఎస్ పిడి విజయ, డి ఎం హెచ్ ఓ డా. శాంతి కళా,డిసిహెచ్ఎస్ డా.జాఫ్రుల్లా, డిఐఓ డా.నాగ ప్రసాద్,కార్పొరేటర్ పద్మలత,తదితరులు పాల్గొన్నారు.

పురోగవృద్ధి దిశగా దేశం : టీజీ వెంకటేష్

విశాలాంధ్ర - కర్నూలు : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కారణజన్ముడని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తన రాజకీయ చతురతతో దేశాన్ని పురోగవృద్ధి దిశలో పయనింప చేస్తున్నారనీ అన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా రక్తదానం చేసిన దాతలందర్నీ టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ శిబిరంలోనే డాక్టర్ కొట్టే చెన్నయ్య రచించిన జాతీయ స్థాయిలో పద్మ అవార్డులు అందుకున్న వారి చరిత్రను తెలియజేస్తూ అనంత పద్మ కుసుమాలు అన్న పుస్తకాన్ని టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలంకి రామస్వామి,మాధవిలతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు, బిస్కెట్స్, పలకల పంపిణీ

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ,ప్రభుత్వ విశ్రాంత కర్నూలు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బంగారుపేట ప్రైమరీ స్కూలులో 50 మంది విద్యార్థులకు పలకలు,పండ్లు,బిస్కట్ ప్యాకెట్లు ,ప్లేట్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రిటైర్డ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు లయన్ మురారి శంకరప్ప, గౌరవాధ్యక్షులు భీమా ఎల్లా గౌడ్ ,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ లయన్ తిరుపతి సాయి, రిటైర్డ్ డి.ఎస్.పి పాపారావు ,రిటైర్డ్ తహసిల్దార్ జయన్న, స్కూల్ హెడ్మాస్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర - ఆదోని : ఎస్సీ ఎస్టీ సప్లై నిధులు వెంటనే విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్, కార్యదర్శి కుమార స్వామి డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటీ తహసిల్దార్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గత నాలుగేళ్ల నుంచి నిధులు విడుదల చేస్తూ వ సంక్షేమ పథకాలకు మళ్లించారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది అయిన నిధులకు సంబంధించి ఎలాంటి ఆలోచన చేయ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో దళిత ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని .ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా సమితి సభ్యులు విజయ్ సహ కార్యదర్శి రమేష్, అధ్యక్షులు రంజిత్ గౌడ్ ఆవుల సురేష్, గోపాల్, మారెప్ప, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బాలికలు ఎంపిక



విశాలాంధ్ర-హొళగుంద : ఆంధ్ర ప్రదేశ్ కబడ్డీ అసోసి యేషన్ ఆధ్వర్యంలో కోసిగిలో బాలికల కబడ్డీ పోటీలు జరిగాయనీఅందులో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థు లు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని హెడ్మాస్టర్ కబీర్ బుధవారం తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు కడపలోని గొల్లపూ డిలో ఈనెల 25 నుండి 28 వరకు జరుగుతాయని అన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థులు భూమిక, ఐశ్వర్య, అనురాధ, గాయత్రి ఎంపికైనందుకు విద్యార్థులను హెడ్మాస్టర్ కబీర్, వ్యాయామ ఉపాధ్యా యుడు పెద్ద మహబూబ్ బాషా, ఉపాధ్యాయుడి శాంతమూర్తి, ఉపాధ్యా యులు అభినందించారు. హెడ్మాస్టర్ కబీర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ఎదగాలని హైస్కూల్, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోవాలని ఏపీవో రామన్న సూచించారు. మండలంలో అన్ని పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతన దారులకు ఈ కేవైసీ రిజిస్ట్రేషన్ మొదలయింది, మొత్తం యాక్టివ్ జాబ్ కార్డులు 12158 అందులో వేతన దారులు 22713 మంది ఉన్నారు, వీరందరికీ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ కేవైసీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం మొదలయ్యిందని ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్ హితవు పలికారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టమోటా, ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు లేవంటూ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబులపై అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా ఏమాత్రం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆత్మహత్య చేసుకున్న 125 రైతు కుటుంబాలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.5 కోట్ల 60లక్షల రూపాయలు ఎక్స్ గ్రే షియా చెల్లించారని గుర్తుచేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుల సౌలభ్యం కోసం హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉల్లి పంట క్వింటానికి రూ.12 వందల రూపాయలు, టమోట కేజీ రూ.8 రూపాయల ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా రైతులకు వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి కార్నలీస్, సూపర్ వైజర్ మహమ్మద్ అర్షద్, డైరెక్టర్లు రంగసాలి, దేవేంద్ర, క్రిష్ణగిరి మండల తెదేపా నాయకులు గురుస్వామి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్‌లతో నష్టం

విశాలాంధ్ర-హొళగుంద: కర్నూలు జిల్లాలో అక్రమ లేఔట్లనుకొని ప్రజలు తీవ్రంగా నష్టపోతారని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. హొళగుందలో బుధవారం 14 నాన్ లేఔట్లను తనిఖీ చేసి గ్రామ కార్యదర్శి రాజశేఖర గౌడ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూల్లో 290 దొంగ లేఔట్లను గుర్తించామని అన్నారు. గుర్తించడానికి 6డివిజన్లు ఏర్పాటు చేసి జెసి, కూడా చైర్మన్ అధికారులకు టీములు ఏర్పాటు చేసి మార్గదర్శాలు ఇచ్చామని అన్నారు. అక్రమ లేఔట్‌ల గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతామని ప్రజలు నాన్ లే అవుట్లను కొనుగోలు చేస్తే విద్యుత్, తాగునీరు, రోడ్లు, బ్యాంకు రుణాల సదుపాయాన్ని పొందలేక నష్టపోతారని పేర్కొన్నారు. నాన్ లేఔట్లు ఉన్నవారు ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని లేకపోతే కేసులు నమోదు చేస్తామని అక్రమ కట్టడాలు కూల్చివేస్తామని ప్లాట్లను చదునుచేస్తామని హెచ్చరించారు. గ్రామ కార్యదర్శులకు రాజకీయ నాయకులు ఫోన్ ద్వారా బెదిరిస్తే వాటి వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని గ్రామ కార్యదర్శులకు నాన్ లేఔట్ లపై చర్యలు తీసుకుని సంపూర్ణ హక్కు ఉందని స్పష్టం చేశారు. నాన్ లేఔట్ వల్ల ప్రజలను మోసం చేయడమే కాక నాశనం చేయడం ముఖ్య లక్ష్యం అని దీనిని అరికట్టడానికి కుడా ముందుకు వచ్చిందని అన్నారు. గతంలో పాలించిన కూడా చైర్మన్ , వైస్ చైర్మన్ భారీగా అవకతవకలు చేశారని వాటిపై విచారించి చర్యలు తీసుకుంటామని గత ప్రభుత్వ హాయంలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి విజన్ గల నాయకుడని రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఆదాయ వనుల కోసం అందరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి 2వేల కోట్ల ఆదాయం సమకూర్చడానికి ప్రయత్నిస్తున్నామని కుడా ద్వారా బనగానపల్లెకు రెండు కోట్లు, పాణ్యం నియోజకవర్గానికి ఐదు కోట్లు, జిల్లా ఎస్పీ కార్యాలయానికి 30 లక్షల రూపాయలతో సీసీ కెమెరాలు, డ్రోన్లు మంజూరు చేసామని స్పష్టం చేశారు. వీటి వల్ల జిల్లాలో నేరాలను త్వరగా అరికట్టవచ్చని అభివృద్ధికి కూడా ఎప్పుడు ముందుంటుందని అన్నారు. విలేకరుల సమావేశంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - నందవరం : మహిళ ఆరోగ్య పరిరక్షణకై కృషి చేయాలని డాక్టర్ శ్రీలేఖ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో 8వ రాష్ట్ర పోషణ మాసంలో భాగంగా స్వస్థనారి-శశక్తి పరివార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడానికి అవగాహన కల్పించి, సూచనలు ఇస్తున్నామన్నారు. మాతా- శిశు మరణాల సంభవించకుండా జాగ్రత్త వహించాలని, కాన్పులు కచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేలా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందించే పోషక పదార్థాలను వారికి చేరేలా చూడాలని, ఆరోగ్యం పట్ల మహిళలు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కర్నూలు మార్కెట్ యార్డ్‌కు రెండు రోజులు సెలవు

ఏమ్మిగనూరు మార్కెట్ యార్డ్‌లో ఉల్లి క్రయ విక్రయాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సెప్టెంబర్ 18 వ, 19 వ తేదీలలో కర్నూల్ మార్కెట్ యార్డ్‌కు సెలవు ప్రకటించామని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య తెలిపారు. 17 వ తేదీన మార్కెట్ యార్డ్ కు ఉల్లి పంట ఎక్కువ వచ్చినందున, మార్కెట్ యార్డ్ పూర్తి గా నిండిన కారణంగా, నిలువ ఉన్న ఉల్లిని ట్రేడింగ్ మరియు బహిరంగ వేలం ద్వారా బయటికి తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా 18,19 వ తేదీలలో ఏమ్మిగనూరు మార్కెట్ యార్డ్ లో ఉల్లి క్రయ విక్రయాలు జరుగుతాయని జాయింట్ కలెక్టర్ వివరించారు. రైతులు ఈ విషయాన్ని గమనించి ఉల్లిని 18,19తేదీల్లో కర్నూలు మార్కెట్ యార్డ్ కు తీసుకొని రాకుండా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ కు తీసుకెళ్ళమని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

హిట్ అండ్ రన్ కేసులపై సమావేశం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్" నిర్వహించడం జరిగినది. సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు బి.లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు కర్నూలు జిల్లాలో ఉన్న 76 హిట్ అండ్ రన్ కేసులకు గాను 21 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు చెప్పారు. నంద్యాల జిల్లాలో ఉన్న 37 హిట్ అండ్ రన్ కేసులకు గాను 11 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు తెలిపారు. మిగతా హిట్ అండ్ రన్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డిస్ట్రిక్ట్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వెంకటనారాయణమ్మ, నంద్యాల జిల్లా డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ రాము నాయక్, నంద్యాల డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శివా రెడ్డి, కర్నూల్ రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భారత్ చవాన్, నంద్యాల కర్నూలు డిటిఆర్బి సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున, ఆదిలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ సంధ్యా రెడ్డి, కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్, డీసీఆర్బి ఎస్ ఐ శ్రీనివాసరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాంలు, పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : ఎమ్మిగనూరులో బుధవారం స్థానిక 23వ వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని ట్రాన్స్కో ఏఈ. ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 23వ వార్డులోని మునెప్ప నగర్, రాధా కృష్ణ కాలనీ, పంపన గౌడ్ కాలనీలలో, ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, వార్డు అధ్యక్షులు ఎస్ మహబూబ్ బాషా, అధ్యక్షతన పర్యటించారు. ఈ సందర్భంగా ఏఈ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వార్డు అధ్యక్షులు మహబూబ్ బాషా డ్యామేజ్ అయిన పోల్లను, విద్యుత్ స్తంభాలను మార్చాలని స్తంభాలకు వైర్ లాగాలని, ఓవర్ వోల్టేజ్ వలన విద్యుత్ సమస్య ఉందని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించుటకు విద్యుత్ కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని అధికారి దృష్టికి తీసుకువచ్చారు. డ్యామేజ్ స్తంభాలను మారుస్తూ, కొత్త స్తంభాలను ఏర్పాటు చేస్తాం, కొత్త ట్రాన్స్ఫార్మర్ను రెండు రోజులలో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. వార్డు ప్రజలకు విద్యుత్ సమస్యలను పరిష్కారం చేయడంలో ముందుంటామని నిర్లక్ష్యం చేసే ప్రసక్తే లేదని ఆయన తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. బొగిడే నాగరాజు బూత్ కన్వీనర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని, సంక్షేమ బోర్డును నుండి కార్మికులను కావలసిన పెండింగ్ నిధులు మంజూరు చేయాలని ఏపీ భవననిర్మాణ కార్మికసంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ డి.నల్లన్న, బిసి.రహిమాన్.జిల్లా నాయకులు ఏ.ఈశ్వర్‌లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ పార్టీ అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటానని సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తానని, పెండింగ్‌లో ఉన్న క్లెమ్స్ బిల్లలుకు నిధులు విడుదల చేస్తాననిచెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట ఇచ్చారన్నారు. అసెంబ్లీ సమావేశాలలో భవన నిర్మాణ సంక్షేమ చట్టాన్ని అమలు చేస్తామని తీర్మానం చేసేందుకు తమ తరుపున వాణి వినిపించాలని కోరామన్నారు. జీవో నెంబర్ 17 రద్దుచేసి సంక్షేమ బోర్డులను పునరుద్ధరించాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనను పూను కుంటామన్నారు.

పంటలు మార్పిడితోనే అధిక దిగుబడి

విశాలాంధ్ర - చిప్పగిరి : ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసే పంటల మార్పిడితో అధిక దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ అన్నారు. బుధవారం పొలం పిలు స్తుంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామం నందు రైతులు సాగు చేసిన పంటల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగుచేసిన పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని ,గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉంటూ రైతుల సందేహాలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిని రమాదేవి, సచివాలయ గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఆదూరి విజయ్ కృష్ణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డుల చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్స్ పదవులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భర్తీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఆదోని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఆదూరి విజయకృష్ణ ఎన్నికైనట్లు బిజెపి వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఆదూరి కృష్ణ చదువుతూ ఏబీవీపీ విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ విద్యార్థి ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేసేవాడు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి సహకారంతో బిజెపి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి కూటమిలో భాగంగా వైస్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడం జరిగింది. ఆదూరి విజయ్ కృష్ణ నాటి నుంచి నేటి వరకు బీజేపీ సిద్ధాంతలకి కట్టుబడి ఉండేవాడు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, రైతులకు ఊరట కలిగించే విధానాలను తీసుకొస్తామన్నారు. మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపి, అవినీతి రహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు నిరంతరం పనిచేస్తామన్నారు. వైస్ చైర్మన్ గా నన్ను ,నాతోపాటుగా నలుగురు బిజెపి నాయకులను డైరెక్టర్లుగా నియమించిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వాల్మీకి , రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

వినోద వసతుల అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని ప్రజలకు మెరుగైన వినోద సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన జొహరపురం రోడ్డులోని ఇండోర్ స్టేడియం, టెన్నిస్ కోర్టు, సి,డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, అక్కడే ఉన్న మున్సిపల్ పార్క్‌ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు,డిఈఈ నరేష్,ఏఈ జనార్దన్,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పాఠశాలలకు అర్బన్ ఎంఈవో పోస్టులు కేటాయించండి : ఎస్టీయూ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణకు అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ ఉన్నత పాఠశాల, నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ పాఠశాల తదితర పాఠశాలలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో అర్బన్ ఎంఈఓ పోస్టులను ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రమేష్ నాయుడు,రవి,భీమరాజు,లోక్య నాయక్, భీమరాజు, ప్రహ్లాద, గంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మనవాదుల సింహ స్వప్నం పెరియార్

విశాలాంధ్ర - ఆస్పరి : పెరియార్ రామస్వామి 146వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గాంధీ పార్కులో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ తాలూకా అధ్యక్షుడు కొమ్ము రమేష్, మండల అధ్యక్షుడు పి.అశోక్‌లు మాట్లాడుతూ పెరియార్ రామస్వామి ఆలోచనలు సమాజానికి దిశానిర్దేశం చేసిన విప్లవాత్మక సిద్ధాంతాలు అన్నారు. దేవుడి సృష్టి, దేవుడి ప్రచారం, దేవుడి నమ్మకం అనేవి మానవ సమాజానికి మోసపూరితమైనవి అని ఆయన గళమెత్తారని, నిజమైన మనవాదుల సింహ స్వప్నం పెరియార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అరవిందు, గోపాలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి మహాయజ్ఞ పూజలు

విశాలాంధ్ర - ఓర్వకల్లు : నన్నూరు గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నందు 1100 వ ఏకాదశి సందర్భంగా మొదటి రోజు కోదండ రామ భజన బృందం వారిచే ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో మహా యజ్ఞము గణపతి పూజ ప్రారంభించారు. కలశ స్థాపన, బ్రాహ్మణుల వృత్తికరణలు,పంచసూక్తములు, స్వామివారికి అభిషేకము, ఆకు పూజ, హెూమము, మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు ఆలయ ధర్మకర్త బి.విశ్వేశ్వరరెడ్డి, పాణ్యం టీడీపీ బీసీ సెల్ నాయకులు తలారి విజేయుడు బుజ్జప్ప శ్రీపతి కృష్ణారెడ్డి రాంభూపాల్ రెడ్డి తులశిధర్ రెడ్డి దాసరి శేఖర్ , భజన బృంద సభ్యులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, సెప్టెంబర్ 2025

చిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో నగరంలోని 127 ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించిన తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అశోక్‌నగర్‌లో 40, బిర్లా కాంపౌండ్‌లో 10షాపుల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. పీఎం స్వానిధి పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం రుణ పరిమితిని పెంచినట్లు తెలిపారు. తొలి విడత రూ.10 వేలను రూ.15 వేలుగా, రెండో విడత రూ.20 వేలను రూ.25 వేలుగా పెంచారని, మూడో విడత రూ.50 వేలు యథావిధిగా కొనసాగుతుందని వివరించారు.వెండర్ జోన్లలో కొత్త షాపుల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం బాలా భవన్‌లోని మెప్మా కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్,ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, సిఎంఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలి

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆరోగ్యకర కుటుంబాలు దేశానికి వేల కట్టలేని సంపద అని దీన్ని సాధించాలంటే మొదట కుటుంబ యజమానిగా ఉన్న మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలని తాలూకా టిడిపి భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం మహిళల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ హెల్త్ కేర్ సెంటర్ ను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హెల్త్ కేర్ సెంటర్ క్యాంపు పెట్టడం ఆళ్లగడ్డ పట్టణ ప్రజలకు చాలా ఉపయోగకరమన్నారు. ఇలాగే ఆళ్లగడ్డ లోనే కాకుండా ప్రతి మండలంలో హెల్త్ కేర్ సెంటర్ క్యాంపు ఏర్పాటు అయ్యేలా చూసుకుంటామన్నారు. డాక్టర్లకు ఏ అవసరం ఉన్నా, ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో హాస్పిటల్ కి సంబంధించి పరికరాలు ఏమైనా కావాలంటే తమ దృష్టికి తీసుకొని వస్తే సంబందిత మంత్రులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ డా.సుజాత, డా.వసంత, కౌన్సిలర్ హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుందలో బుధవారం విశ్వకర్మల ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఘనంగా జరిగింది. స్థానిక మారెమ్మ దేవికి విశ్వకర్మలు ప్రత్యేక పూజలు చేసి విశ్వకర్మ చిత్రపటాన్ని మేళ తాళాలు, 101 ముత్తైదువుల కలశాలతో పురవీధులు ఊరేగించారు. స్థానిక దేవమ్మ ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వకర్మలు మాట్లాడుతూ విశ్వకర్మలు కులవృత్తి పై ఆధారపడి ఉన్నారని విశ్వకర్మలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మలు శ్రీనివాసాచారి,మంజునాథ చారి, జక్కనాచారి, మానప్పాచారి, అశోక ఆచారి, భక్తులు, విశ్వకర్మలు పాల్గొన్నారు.

బన్నీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని

విశాలాంధ్ర - హొళగుంద: దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి బన్నీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని డిఎస్పిబి వెంకట్రామయ్య కోరారు. పోలీస్ స్టేషన్లో బుధవారం బన్నీ పండుగ సందర్భంగా వాల్ పోస్టర్లను డిఎస్పి వెంకట్రామయ్య, సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్, గ్రామ పెద్దలు మల్లన గౌడ, రాజా గౌడ, మల్లికార్జున, నర్సానాయక్, తిమ్మయ్యలు వాల్పోస్టర్లను విడుదల చేశారు. డీఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ భక్తులు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి రక్తపాతం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పీపీపీ విధానాన్ని రద్దు చేసి మెడికల్ కళాశాలను ప్రభుత్వమే కొనసాగించాలని పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్,డిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. బుధవారం మెడికల్ కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ వైద్య కళాశాలలను ప్రజలకు సరైన వైద్యం విద్యార్థులకు సరైన విద్య అందుతుందనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులుకు, ప్రజలకు అన్యాయం చేస్తూ పిపిపి పద్ధతిలో కొనసాగిస్తామని క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 2020 సంవత్సరంలో ఆదోనిలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మించడానికి అప్పటి వైద్య శాఖ మంత్రి పలుచోట్ల స్థల పరిశీలన చేసి చివరికి అరెకల్ గ్రామం వద్ద మెడికల్ కాలేజ్ నిర్మిస్తున్నట్లు తెలిపి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్హెచ్ 167 పక్కన 48.44 ఎకరాల స్థలంలో రూ,,475 కోట్ల ప్రతిపాదనతో 40 పడకలతో ఆసుపత్రి 100 సీట్లతో వైద్య కళాశాల,నర్సింగ్ కాలేజ్ మరియు హాస్టల్ కొరకు 2021 లో వర్చువల్ పద్ధతి నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.దీనిని ప్రభుత్వ ఆధీనంలోనే వైద్య మెడికల్ కళాశాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ వినిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పిడిఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ,పట్టణ కార్యదర్శి రాజేష్,డిఎస్ఎఫ్ ముఖ్య నాయకులు వినోద్, నరసింహులు,ఇస్మాయిల్, రామకృష్ణ,కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు

22 నుంచి నిత్యవసర వస్తువులు తగ్గింపు

ప్రధాని మోదీ పుట్టినరోజున సేవాకార్యక్రమాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతదేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి పార్టీ నంద్యాల జిల్లా కార్యాలయం వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలతో కేసి ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాలాజీ కాంప్లెక్ లోని కళ్యాణ మండపంలో భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి రోగులకు, వారి బంధువులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ బాటలు వేస్తున్నారన్నారు. నిత్యవసర వస్తువులు భారీగా పెరగడంతో పేద,మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను కలిసివేశాయన్నారు. ఈనెల 22నుంచి జీఎస్టీ తగ్గించడంతో 355 రకాల వస్తువులు తగ్గుముఖం పడతాయన్నారు. పుట్టినరోజు వేడుకలు నాయకులు స్వలాభం కోసం చేసుకునేవారని, ప్రధాని ఆడంబరాలకు పోకుండా ప్రజల సమస్యలు గుర్తించి సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.దేశవ్యాప్తంగా ఎందరో రక్తదానం,అన్నదానం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, కసెట్టి కృష్ణమూర్తి, కసెట్టి చంద్రశేఖర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ,నిమ్మకాయల సుధాకర్, ఉపేంద్రనాథ రెడ్డి, చంద్ర, బాలముని, బెక్కెం నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్

విశాలాంధ్ర - బనగానపల్లె : డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు విండర్లు తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గురువారం నుంచి మూడు రోజులు పాటు పెన్ డౌన్ చేపట్టినట్లు తెలిపారు. బుధవారం నాడు స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో డాక్యుమెంట్ రైటర్లు మల్లేష్ నవీద్, మధు, సన్నీ, సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానం స్లాట్ బుకింగ్,ఓటిపి, కొందరి రైతులు వద్ద సెల్ ఫోన్ లేకపోవడం, వీలునామ రిజిస్ట్రేషన్లు సమస్యలు తదితర వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెన్ డౌన్ చేపట్టినట్లు తెలిపారు.

ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణ శివారులోని నేల మఠం నందు విశ్వకర్మ యోజన సెంటర్ నందు బిజెపి పట్టణ రూరల్ అధ్యక్షులు యాదగిరి, హరికృష్ణ ,సేవా పక్వాడ మండల ఇన్చార్జి శరత్చంద్రకుమార్‌ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్ మాట్లాడుతూ అంత్యోదయ అని నినాదంతో చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు అభివృద్ధి అందించడమే లక్ష్యంగా చేసుకుని నిరంతరం కృషి చేస్తూ 11 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉన్న ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న ఏకైక నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అలాగే మండల ఇన్చార్జి శరత్చంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీక్షా దక్షిత దార్శనిక ఆలోచన విధానంతో ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సంకల్పం తీసుకొని ముందుకు వెళుతున్న గొప్ప నాయకుడు నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్, విశ్వబ్రాహ్మణులు శ్రీనివాస్ ఆచారి, సూర్యనారాయణ చారి, బ్రహ్మయ్య చారి ,భోగేశ్వర చారి, శ్రీనివాస్ ఆచారి ,చంద్రశేఖర ఆచారి, చరణ్ ఆచారి, బిజెపి నాయకులు వై బాల వెంకటేశ్వర్లు యాదవ్ శివరామిరెడ్డి, మల్లారెడ్డి, శంకరయ్య ,నారాయణరెడ్డి కంబయ్య,మనోహర్, తిరుమలయ్య, నాగార్జున, శేషాద్రి, చందు, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని అమ్మవారి శాల ఆవరణలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవి శెట్టి హరీష్ బాబు ప్రారంభించారు. భారత వికాస్ భారత్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నంద్యాల ఉదయానంద హాస్పిటల్ వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్లకు అర్హులైన వారిని గుర్తించి వారికి ఉచితంగా కంటి వైద్యం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్య నిర్వాహక అధ్యక్షుడు బైసాని రవి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నిచ్చెలమెట్ల రామయ్య, ప్రధాన కార్యదర్శి సూరే గోవిందరాజులు, ఉపాధ్యక్షులు ఆలువాల శివ చరణ్, కోశాధికారి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గురూజీ, ఉదయానంద హాస్పిటల్ కంటి డాక్టర్ రహమాన్ ఖాన్, మార్కెట్ ఎగ్జిక్యూటివ్ అశోక్ కుమార్, ఇంతియాజ్ తో పాటు సుమారు వందమంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

ఆలయంలో విశ్వకర్మ పూజా మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ కాళికాదేవి ఆలయంలో శ్రీ వేదమాత గాయత్రి దేవి, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ పూజా మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దేవ శిల్పి విశ్వకర్మ దేవుని చిత్రపటానికి ధూప దీప నైవేద్యములు సమర్పించారు.దేవ శిల్పి విశ్వకర్మ భగవానుడు సానగ బ్రహ్మర్షి, సనాతన బ్రహ్మర్షి, అహుబునస బ్రహ్మర్షి, ప్రత్న్యాష బ్రహ్మర్షి, సూపర్ణాసా బ్రహ్మర్షి అనే ఐదు ముఖాలుగా ఉద్భవించినాడని తెలిపారు. పంచముఖాల నుంచి ఉద్భవించిన పంచవృత్తుల వారిని విశ్వబ్రాహ్మణులు అని వేదాలు తెలిపాయన్నారు. అయ్యే శిల్పి, ఇనుప వృత్తి, దారు శిల్పి కర్రపని చేసేవారు, వడ్రంగి, తామర శిల్పి ఇత్తడి పనిచేసేవారని అన్నారు. శిలా శిల్పి రాతి విగ్రహములు దేవాలయ పనులు చేసేవారని, స్వర్ణ శిల్పి బంగారం పని చేసే వారన్నారు. శ్రీ దేవ శిల్పి విశ్వకర్మ భగవానుడు ఇంద్రునకు ఇంద్రలోకమును, ద్వారకా లోకమును, దేవతలకు కావలసిన ఆయుధాలను, ఒక లోకము నుంచి వేరొక లోకమునకు వెళ్లుటకు ఆకాశంలో ప్రయాణించే రథాలను, పల్లకీలను, తయారు చేసినట్లు పురాణాలలో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నరసింహాచారి, పెద్దలు కేశవాచారి, శరవయ్య ఆచారి, హరికృష్ణ ఆచారి, ఈరన్న ఆచారి, వీరప్ప ఆచారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మోడీ 75వ జన్మదిన వేడుకలు

సుమారు 50 మందికి పైగా రక్తదానం

రక్తదానం చేసిన టీడీపీ మండల ప్రెసిడెంట్ రవీంద్ర బాబు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలో గల బిజెపి కార్యాలయం నందు జాతీయ బిజెపి కార్యవర్గ సభ్యురాలు మొమిన్ షబానా ఆధ్వర్యంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధాన మంత్రి చిత్రపటానికి కూటమి నాయకులతో పాలాభిషేకం గావించారు అనంతరం మోమిన్ షబానా, టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్రబాబు దానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారుగా 50మందికిపైగా యువత రక్తదానం చేశారని, మన దేశానికి నరేంద్ర మోదీ ఇలాంటి ప్రధాని మంత్రి ఉండడం చాలా గర్వకారణమైన విషయమని ఆయన సేవలు ఎనలేనివని ఇప్పుడు ప్రపంచ దేశాలన్ని భారతదేశం వైపు చూస్తున్నాయి అంటే కేవలం నరేంద్ర మోదీజీ గొప్పదన్నమే అని ఆమె కొనియాడారు. అనంతరం నరేంద్ర మోదీ చిత్రపటం గల భారీ కేకును కట్ చేయడం జరిగింది. టిడిపి మండల ప్రెసిడెంట్ రవీంద్రబాబు, జనసేన నాయకులు,అరుణ్, శ్రీరాములు, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాయుడు, డాక్టర్ సాజిత తెరిసా కాలేజ్ కరెస్పాండెంట్ ప్రణీత్ పాల్గొన్నారు.

ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హొళగుంద: దేశాల ప్రధాని దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల బిజెపి కన్వీనర్ ఈడిగ సుధా ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో జన్మదిన కేకును కూటమి నాయకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కూటమి నాయకులు రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు చిదానంద మాట్లాడుతూ దేశ ప్రధాని మూడుసార్లు ఎన్నికలు దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు అని కొనియాడారు. కూటమి నాయకులు డాక్టర్ తిప్పయ్య, అశోక్, వీరేష్, వలి, రామలింగ, శివరాజ్, జయప్ప గౌడ, బెనకప్ప, దేవప్ప, ఉల్లిగన్న, బసవ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను బుధవారం పత్తికొండలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు కరణం నరేష్ ఆధ్వర్యంలో మోడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. స్వాస్థనారీ-సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, జిల్లా కార్యదర్శి బ్రహ్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్, దండి మల్లికార్జున, చంద్రన్న, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్, రంగశాలి, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

22 నుండి దసరా శరన్నవరాత్రులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కాలికమాత ఆలయంలో ఈ నెల 22 నుండి అక్టోబర్ 3వ తేది వరకు దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షులు దురుగడ్డ రవీంద్ర చారి తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో దసరా శరన్నవరాత్రుల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా దురుగడ్డ రవీంద్ర చారి మాట్లాడుతూ ఈనెల 22 నుంచి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అలాగే 30వ తేదిన దుర్గాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటి నిర్ణయించిందన్నారు. ఉపాధ్యక్షుడు కృష్ణమాచారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో ప్రతి నిత్యం సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ మాట్లాడుతూ మహిళా కమిటీ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మహిషాసుర మర్దిని కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విజయ్ కుమార్ ఆచారి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అందరి సహాయ సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కె రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా ఈనెల 22న రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అభివృద్ధి మరియు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ పాల్గొంటారన్నారు.

24న తెలంగాణ రాష్ట్రం నందికొండ పీఠాధిపతులు డాక్టర్ శ్రీకాంత్ ఇంద్ర స్వామి వారు వస్తున్నారన్నారు.

ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ

విశాలాంధ్ర - వెలుగోడు: ప్రపంచం మెచ్చిన నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని నాయకులు అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని వెలుగోడు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో బుధవారం సేవా పక్వాడ మండల కన్వీనర్ నూలు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వచ్చిన పెషంట్లకు, గర్భిణీ స్త్రీలకు బెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వెలుగోడు బిజెపి మండల అధ్యక్షుడు పోతుల రాజా శేఖర రెడ్డి మాట్లాడుతూ అంత్యోదయ అని నినాదంతో చివరి వ్యక్తికి కూడా సంక్షేమ పథకాలు అభివృద్ధి అందించడమే లక్ష్యంగా చేసుకుని నిరంతరం కృషి చేస్తూ 11 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉన్న ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న ఏకైక నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్, బిజెపి నాయకులు వడ్ల ప్రతాప్ ఆచారి, శ్రీనువాసులు, తిరుపాల్ నాయక్, సుబ్బయ్య, మధు గౌడ్, వెంకటేష్, పురుషోత్తం తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

విశాలాంధ్ర - వెలుగోడు: మండల కేంద్రమైన వెలుగోడు లోని 11 వ అంగన్వాడీ కేంద్రం నందు బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యత, పియం యంవై గురించి, సమతుల ఆహారంపై ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులకు రక్తహీనత, లోప పోషణ వలన కలిగే నష్టాలు మరియు పౌష్టికాహారం సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా కలిగే ఉపయోగాలను, ఆకుకూరల వల్ల కలిగే లాభాలను వివరించారు. గర్భవతులకు రక్తహీనత తక్కువ ఉండకుండా చూసుకోవాలని, రక్తహీనత తక్కువ ఉన్నవారు తప్పనిసరిగా టాబ్లెట్లు వాడాలని, ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్స్ జి. నాగలక్ష్మమ్మ, యం. పద్మావతి బాయి, కె.వి. రవణమ్మ, పి. సాలమ్మ, వి. భాగ్యలక్ష్మి, పి మల్లేశ్వరి, సుజాత, ఏ. తులసమ్మ, శివమ్మ, ఆశ భాగ్యలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-హొళగుంద: మండలంలోని ఆర్యవైశ్యులను ఆదుకోవాలని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు బుధవారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి కృష్ణమూర్తి, ఆర్యవైశ్యులు వినతి పత్రాన్ని సమర్పించారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి కృష్ణమూర్తి శెట్టి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండల ఆర్యవైశ్య సంఘం సింగంశెట్టి కృష్ణమూర్తి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆర్యవైశ్యులకు దహన సంస్కారం చేయడానికి స్మశాన వాటిక లేదని వెంటనే స్మశాన వాటిక స్థలాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశ్య లకు వితంతు, వృద్ధాప్య, ఒంటరి మహిళల, అంగవైకల్యం పెన్షన్లు మంజూరు చేయాలని ఇండ్లు లేని అర్హులైన వారికి కొత్త ఇండ్లు మంజూరు చేయాలని ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఆర్యవైశ్యులకు సంక రుణాలతో పాటు చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి ఆర్థిక సహాయం చేయాలని ఆర్యవైశ్యుల ఉద్యోగ, ఉపాధి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు సింగంశెట్టి శివకుమార్ శెట్టి పాల్గొన్నారు.